

# నగరం.. జలమయం

**ఉరుములు మెరుపులతో కూడిన భారీవర్షం**

**రోడ్లపైకి చేరిన వరదనీరు.. వాహనదారులకు ఇక్కట్లు**

**జిహెచ్‌ఎంసి బృందాలను అప్రమత్తం చేసిన మేయర్ విజయలక్ష్మీ**

**మరో రెండురోజులు వర్షాలు పడేఅవకాశం ఉందన్న వాతావరణ శాఖ**



కుత్బుల్లాపూర్‌లో





సికింద్రాబాద్‌లో..

హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాత వార్త: నగరంలో భారీ వర్షం కురిసింది. ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడటంతో నగరవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకపూల్, ఖైరతాబాద్, కూకట్‌పల్లి ,హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, నిజాంపేట్, ప్రగతినగర్, కెపిహెచ్‌బి కాలనీ, బోరబండ, అల్లాపూర్, మోతీనగర్, సనత్‌నగర్, ఎస్ఆర్‌నగర్, మైత్రివనం, అమీర్‌పేట్, మధురానగర్, యూసఫ్‌గూడ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ట్యాంక్‌బండ్, ఎల్బీనగర్, మన్సూరాబాద్, నాగోల్, వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్, సైదాబాద్‌లో వర్షం కురిసింది. భారీగా కురిసిన వర్షంతో రహదారులన్నీ జలమయయ్యాయి దీంతో నగరవాసులు తడిసి ముద్దయ్యారు.రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎల్బీనగర్ చింతల్‌కుంట వద్ద విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల నేపథ్యంలో జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అప్రమత్తమయ్యారు. నగర ప్రజలు వర్షాలకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం జిహెచ్‌ఎంసి, డిఆర్‌ఎఫ్ సిబ్బంది హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. మూన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలు, ఈవిడిఎం బృందాలు..ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

**మరో రెండురోజులు..** రాబోయే రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. సోమవారం, మంగళవారం కొన్నిచోట్ల వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల ఆవర్తనం వాయువ్యానికి ఆనుకుని ఉన్న పశ్చిమ బంగాళాఖాతంలో ఈనెల 12న ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర సంచాలకులు పేర్కొన్నారు.

హైదరాబాద్ వార్త



# ఎప్పుడెప్పుడా..?

- **ఆశావహుల ఎదురుచూపులు**
- **ఇంకా స్పష్టత రాని**

## గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి టిక్కెట్టు

గోషామహల్,సెప్టెంబర్ 10ప్రభాతవార్త: త్వరలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో దించేందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఏకంగా 115 మంది అభ్యర్దులను ప్రకటించారు.కాని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ది విషయంలో ఇప్పటి వరకు స్పష్టత లేకుండా పోయింది.దీంతో ఎంతో ఆశతో ఎదరు చూస్తున్న తెలంగాణ ఉద్యమ కారులకు, మాజీ కార్పొరేటర్లుకు,ప్రస్తుత ఇన్‌చార్జ్, మాజీ శాసనభ్యులు ఎప్పుడెప్పుడా అని ఎదురుతెన్నులు చూస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ ఎవరికి టిక్కెట్ ఖరారు చేస్తాడో తెలియని పరిస్థితి నెలకొంది.అధినేత ఎవరికో ఒకరి పేరు ఖరారు చేస్తే తాము ఆశ నుంచి బయటపడుతామని వాపోతున్నారు.ఇక్కడ బరిలో ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్,మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్,మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త, ఉద్యమనేత ఆర్వీ మహేందర్‌కుమార్, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్‌లు తీవ్రంగా గాడ్‌పాదర్‌ల చుట్టు తిరుగుతున్నారు. ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఈసారి టిక్కెట్ ఇవ్వవద్దని ఉద్యమ కారులు అంటున్నారు.ఉద్యమం నుంచి నేటి వరకు పార్టీని నమ్ముకుని ఉన్న తనకు టిక్కెట్ కేటాయించాలని ఉద్యమ నేత,మాజీఇన్‌చార్జ్ బిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు.గతంలో ఓడిన వారికి ఇవ్వవద్దని బిఆర్ఎస్ నాయకులు చర్చించుకుంటున్నారు.బలమైన నాయకుడు అయితేనే బిజెపిని ఓడించడానికి అవకాశం ఉంటుందని బిఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్లు తెలిసింది.ఈ సారి గోషామహల్ నియోజకవర్గంలో బిజెపి ఓడించాలని కంకణ బద్దులుగా ఉన్నామని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అంటున్నారు.ఏపార్టీ అభ్యర్థిని ఓడించాలన్న,గెలిపించాలన్న నాయకుల చేతుల్లో లేదు. ప్రజలు చేతుల్లో ఉన్న విషయం తెలియాదా? మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త కూడా రెండుసార్లు కార్పొరేటర్‌గా పోటి చేసి మొదటిసారి విజయం సాధించగా,రెండవ సారి స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓటమి చెందింది.ఆమెకు గోషామహల్ నియోజకవర్గంపై మంచి పట్టు ఉంది. పలు సామాజిక కార్యక్రమాలతో పాల్గొనడంతోపాటు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ముందుకు సాగుతుంది.ప్రస్తుతం గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నంద కిషోర్‌వ్యాస్‌బిలాల్ తనకు ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్ అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తన అనుచరుల వద్ద అంటున్నారు.తాను కూడా బిఆర్ఎస్ పార్టీలో దాదాపు 9 సంవత్సరాల నుంచి పార్టీ పటిష్టతకు కొరకు పాటుపడుతున్నట్లు చెప్పారు. ఈసారి బిఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం టిక్కెట్ తనకే దక్కుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నాడు.సీటుపై ఇంకా స్పష్టత రాలేదు.ఇప్పుడు నియోజకవర్గంలో పార్టీకి అనుకూల పరిసితులు ఉన్నాయి. పరిస్థితిని బిఆర్ఎస్ టిక్కెట్టు ఖరారు విషయాన్ని వీలైనంత తొందరంగా ప్రకటించకుండా బిజెపి మరింత బలోపేతం అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రజాసమస్యలను పరిష్కరించే విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తుంటారు.గడ్డం శ్రీనివాస్ ఉద్యోగమేళా,ఉచిత విద్య పేరుతో నియోజకవర్గం ప్రజలకు దగ్గర అవుతున్నాడు.గడ్డంఆశీష్‌కుమార్ యాదవ్ ఏకంగా గాడ్‌పాదర్‌ల అండ ఉందని,ప్రజలతో తిరుగుతున్నాడు.గోషామహల్ నియోజకవర్గం టిక్కెట్ దక్కించుకుంటారో వేచి చూడాల్సిందే.

### పెరికల రాజకీయ ఐక్యత కోసం కార్పొరేషన్ సమితి ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : పెరికల రాజకీయ అభివృద్ధి కోసం రాజకీయ ఐక్యత, కుల కార్పొరేషన్ సాధన సమితిని ఏర్పాటు చేసినట్లు చైర్మన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. వైఎస్ చైర్మన్‌లుగా బుద్దే పెద్దన్న, బుడగం శ్రీనివాస్, అక్కల తిరుపతి వర్మ, ఎర్రం శెట్టి మునిందర్‌ను నియమించినట్లు వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పెరికల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పురగిరి క్షత్రియ కులం వ్యవసాయం వృత్తి కావడం వల్ల ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారన్నారు.

## మమ్ముల్ని క్రమద్ధీకరించి న్యాయం చేయండి

**సిఎం కెసిఆర్‌కు ఐఈఆర్‌పి ఉపాధ్యాయుల విజ్ఞప్తి**



క్రమబద్దీకరించాలని నినదిస్తున్న ఉపాధ్యాయులు

హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త: వివిధ వైకల్యాలతో బాధపడుతూ విద్యకు దూరమవుతున్న బాల బాలిలను గుర్తిచి ప్రత్యేక విద్యను బోధి స్తున్న ఉపాధ్యాయుల (ఐఈఆర్‌పి)ను క్రమబద్ధకరించాలని తెలంగాణ ఇంక్లూజివ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ టీచర్స్ అసోసియేషన్ (టిఐఈఆర్‌టిఏ) ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, విజయచారి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెబుతున్న ప్రత్యేక ఉపాధ్యాయ నియామక భర్తీల్లో తమను క్రమబద్ధీకరించకుండా చేపడితే తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారి నిర్వహిస్తున్న డిఎస్సీలో తమకు అవకాశం ఇవ్వకపోతే 20ఏళ్లుగా తాము చేసిన సేవలకు గుర్తింపు లేకుండా పోతుందన్నారు. ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమపట్ల సిఎం కెసిఆర్ మానవతా దృక్పథంతో వ్యవహరించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శ్రీనివాసులు, మల్లేష్‌గౌడ్, దామోదరచారి, సునీత, పాషా, శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మకు ఘనంగా నివాళ్లర్పించిన డిప్యూటీ మేయర్



చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిసున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి తో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. తెలంగాణ రజక (దోభి) అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రజక కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును ఖండించిన సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి

**పవన్‌కల్యాణ్‌ను పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటు**

సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ తీవ్రంగా ఖండించారు. ఎపిలో చంద్రబాబుకు ప్రజల్లో రోజురోజుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రభుత్వం రాజకీయ కుట్రలో భాగంగానే పదుల సంఖ్యలో అక్రమంగా కేసులు పెట్టారని, 409 లాంటి కేసులు ఏమిటని ఆయన ప్రశ్నించారు. సిఐడి అధికారులు చంద్రబాబుపై వ్యవహరించిన తీరు పూర్తిగా కక్షసాధింపుగా ఉందని ఆయన మండిపడ్డారు. ఎపి వైకాపా జాగీర్‌కాదని, రోజులు ఎప్పుడు ఒకేలా ఉండవని గ్రహించాలని ఆయన సిఎం జగన్‌రెడ్డిని హెచ్చరించారు. 33 కేసులతో వేల కోట్ల రూపాయలు ఆస్తులు జప్తుయి, 16 నెలలుపాటు జైలు శిక్ష అనుభవించి కేవలం బెయిల్‌పై పాలన కొనసాగిస్తున్న జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను విమానంలో ప్రయాణించకుండా అడ్డుకుని, రోడ్డు మార్గంలో కూడా రానీయ్యకుండా పోలీసులు చేసిన తీరు అప్రజాస్వామికమని, సిగ్గుచేటన్నారు. సిఐడి అధికారుల తీరు మారకుంటే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, ధర్నాలు, నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు.

## వైభవంగా చిత్రకారిణి అనుపోజు జయశ్రీ స్మారక పురస్కార ప్రదానోత్సవం



పురస్కారగ్రహీతలతో రమణాచారి, మురళీమోహన్, దైవజ్ఞశర్మ

రవీంద్రభారతి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతి కశాఖ సౌజన్యంతో జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో లయన్ డా. చిల్లా రాజశేఖరరెడ్డి సభాధ్యక్షతన జరిగిన ప్రఖ్యాత చిత్రకారిణి అనుపోజు జయశ్రీ స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఒక్కోచిత్రం గొప్పదనాన్ని వివరించి గౌరవ అతిథి ప్రముఖ నటుడు, మాజీ ఎంపి ఎం.మురళీమోహన్, ఆత్మీయ అతిథులు డా. రామరాజు శ్రీనివాసరావు, దైవజ్ఞశర్మ, గుడిబండి వెంకటరెడ్డి తదితరులతో ప్రముఖ చిత్రకారులు శేషబ్రహ్మం హైదరాబాద్; ప్రముఖ చిత్రకారిణి ఆమ్రపాలి తెనాలిలను ఘనంగా సత్కరించి అనుపోజు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారాలు, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 6వేల రూపాయల నగదు బహుమతిని అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సభకుముందు సాంస్కృతిక కార్యక్రమంలో దర్శిని చంద్రలేఖ విశ్వనాథం, శేషభట్టార్ ఆరోహి శరణ్యల కూచిపూడి నృత్యప్రదర్శనలు ఆహుతులకు కనువిందు చేశాయి.

## నిరుద్యోగ, యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశం



జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఈచిత్రంలో జిజిఎఫ్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్,సెప్టెంబర్ 10ప్రభాతవార్త: గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో గోషామహల్ నియోజకవర్గం విద్యావంతులైన నిరుద్యోగ,యువతి,యువకులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈమేరకు పర్యాటకశాఖ మంత్రి ఎం.శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ జాబ్‌మేళా ఈనెల15వ తేదిన రామ్‌కోఠి ఈడెన్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో80పైగా కంపెనీలు నిరుద్యోగ యువతి, యువకులకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

### గాజులరామారం సర్కిల్ పరిధిలో

# వరద నీటి నాలాల కబ్జాల హోరు

**టౌన్‌ప్లానింగ్ విభాగం పనితీరుకు**

**నిలువెత్తు నిదర్శనంగా మారుతున్న తీరు**

**ప్రతివర్షాకాలంలో ప్రజల గగ్గోలు**

**పట్టదా ప్రభుత్వానికి నియంత్రణ తీరు**

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : గాజులరామారం సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు అధికారుల చెలగాటం ప్రజలకు ప్రాణ సంకటంగా మారుతుంది. కొద్దిపాటి వర్షాలకు కూడా వరదనీటి నానాలు పొంగిపొర్లుతూ ప్రజల ధన, ప్రాణాలతో చెలగాటమాడుతున్నా ఇక్కడి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు చలనం లేకపోవడంతో పాటు ఏకంగా నిర్మాణదారులవద్ద లక్షల రూపాయలను దండుకుంటూ తమజేబులు నిండితే చాలు ప్రజలు ఏమైపోతే మాకేంటి అన్నవిధంగా మారింది. ప్రతి వర్షాకాలంలో స్థానిక ప్రజల దుస్థితి స్థానిక ప్రజలకే కాక దారినపోయే పాలచారులకు సైతం ఆందోళన కలిగిస్తుందని వాపోతున్నారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని చంద్రానగర్ కాలనీ, శివనగర్, దుర్గయ్యనగర్, భగత్‌సింగ్‌నగర్ వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. దీనికి కారణం నాలా విస్తరణ పనులు చేయకపోవడమేనని ప్రజలు ఆందోళన చెందుతన్నారు. ప్రధానంగా చింతల్ కాకతీయ బ్యాంక్ ముందు గల ప్రధాన కల్వర్టు వద్ద ఇటీవల నిర్మాణ దారుడు ఏకంగా పక్కా నిర్మాణాన్ని చేపట్టి మున్సిపల్ చట్టాలను, టౌన్‌ప్లానింగ్ విభాగం పనితీరును వెక్కిరించిన చందంగా పనులను పూర్తిచేసి చూపటం ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రధాన నర్సాపూర్ రహదారిని ఆనుకుని ఉన్న కల్వర్టు పైనే యధేచ్చగా అక్రమ నిర్మాణం చేపట్టి మున్సిపల్ అధికారులకు సవాల్ విసిరాడా అన్నచందంగా నిర్మాణం పూరత్తిచేశారు. అయితే నిత్యం వేల మంది వెళ్లే రహదారిపై ఇంత నిస్సిగ్గుగా అక్రమ నిర్మాణాన్ని ఎలా చేపట్టాడో తెలియక ప్రజలు విస్మయం చెందుతున్నారు.

**నాలా పరివాహక ప్రాంతాలలో అక్రమ నిర్మాణాల జోరు.. కళ్లున్నా చూడలేని దుస్థితిలో అధికారుల తీరు**

చంద్రానగర్, శివనగర్, దుర్గయ్యనగర్, భగత్‌సింగ్ నగర్, గాంధీనగర్ తదితర ప్రాంతాలనుండి వచ్చే వరదనీటితో ప్రతియేడూ గణేష్‌నగర్ వరదనీటి నాలా పొంగిపొర్లి జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నతీరు అధికారుల బాధ్యతారాహిత్యాన్ని గుర్తుచేస్తుంది. వరదనీటి నాలాలకు ఒక నిర్ణీత దూరం వరకు నివాస అనుమతులు ఇవ్వకూడదని చట్టాల్లో పేర్కొనబడి ఉన్నా అవి ఇక్కడ అమలుమాత్రం కావడబలేదు. అధికారుల స్వార్థం ప్రజల అవకాశవదంతో స్థానికంగా నాలా పరివాహక ప్రాంతాలు పూర్తిగా నిర్మాణాల మయమైంది. దీనితో చిన్నపాటి వర్షాలకు కూడా ఉప్పొంగుతున్న నాలాలు తిరిగి నీరు వెనక్కి తన్నుకుని వచ్చి చుట్టుపక్కల కాలనీలలోని నివాసాలపై పడి ఇళ్లపూర్తిగా జలమయ మవుతుండటంతో వర్షాకాలం వచ్చిందంటే ప్రజలుగుండెల్లో వణుకుపుట్టిస్తుంది. ఈ విపత్కర పరిస్థితి నుండి ప్రజల్ని బయట పడేయాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికార యంత్రాంగంమాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటం ప్రజలకు పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.

**ప్రజా ప్రతినిధులపై నాయకులు, అధికారులపై ప్రజాప్రతినిధుల రుసరుస**

అప్పనంగా వచ్చిపడే లక్షల రూపాయలను దండుకునేందుకు ఒకవైపు ప్రజప్రతినిధులు తహతహ లాడుతుండగా నవ్విపోదురుకాక మాటేటి సిగ్గన్నచందంగా అధికారులు కూడా నాలాల పరిసర ప్రాంతాల అక్రమ నిర్మాణాల పై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. గతంలోకంటే అధికారుల్లో బాధ్యతారాహిత్యం పెరిగిపోవడంలో స్థానికంగా ఏ నిర్మాణాలు సక్రమమమో, ఏనిర్మాణాలు అక్రమమో తెలియని దయనీయ పరిస్థితి నెకొందంటే కేవలంఈ పాపం టౌన్‌ప్లానింగ్ అధికారులదేనని ప్రజలనుండి పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు కార్పొరేటర్లు కూడా ఇలాంటి అక్రమాలకు బరితెగించి అధికారులై వత్తిడి తెస్తున్నతీరు స్థానికంగా దోచుకొందాం పంచుకుందాం అనే నినాదం సమర్థవంతంగా పనిచేస్తుందనే అనుమానం ప్రజలకు కలగకమానదు. ప్రతియేడూ జరిద్గిరిగుట్ట, గాంధీనగర్, వెంకటరామిరెడ్డినగర్, సందానగర్, భగత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాలునండి గణేష్‌నగర్ పెద్దనాలకు వచ్చే వరదనీటిని తట్టుకునే విధంగా అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన బాధ్యతను అన్ని వర్గాలు నీళ్ళొదిలేశాయి. దీనితో రంగారెడ్డినగర్ డివిజన్, చింతల్ డివిజన్, కుత్బుల్లాపూర్ డివిజన్ల నాలా పరివాహక ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న వరదనీటి కష్టాలు అన్ని,ఇన్నీకావు. ఇప్పటికైనా గాజులరామారం టౌన్లనింగ్ అధికారులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు నాలాల కబ్జాలను ఖచ్చితమైన ప్రమాణాలతో అరికట్టేందుకు ప్రణాళికాబద్దంగా చట్టాలు అమలు చేసి వరదనీటి పరీవాహక ప్రాంతాలు కబ్జాకాకుండా కఠినంగా వ్యవహరించాలని తమ ధన, ప్రాణ నష్టాలను నివారించేందుకు కృషిచేయాలని నాలా పరివాహక ప్రాంతాల ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

## నీతి నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం మన్నం ప్రసాద్

చిక్కడపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: నీతి నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం మన్నం ప్రసాద్ అని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కులనిరూన్మలన పోరాట సమితి(కెఎన్‌పిఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మన్నం ప్రసాద్ సంస్మరణ సభ కెఎన్‌పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.అలివేలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో శాతవాహన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, హైకోర్టు న్యాయవాది కార్తీక్ నవయాన్, కెఎన్‌పిఎస్.రాష్ట్ర అధ్యక్షుడు జయరాజు, ప్రధాన కార్యదర్శి బూరం అభినవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. స్వచ్ఛమైన నవ్వుకి, ఆత్మీయ పలుకరింపుకు చిరునామా మన్నం ప్రసాద్ అనని, ఎదుటివారి కష్టాలను చూసి చలించే సున్నితమైన మనసున్న వ్యక్తి అని, సరళమైన పల్లెభాషలో ప్రజలతో మాట్లాడేవాడని, జీవితం అంటే ఉద్యోగం, భార్య, పిల్లలు మాత్రమే కాదు, అది సమాజంలో ఒక భాగం అని గుర్తించారని అన్నారు. ఆయన మాట్లాడే మాటలకు, ఆచరణ అడుగులకు తేడా లేకుండా జీవించారన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ సుచరిత రెడ్డి**





ధర్నాచౌక్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: పేదల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పైడి రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సుచరిత రెడ్డి సూచించారు. ఆదివారం కవాడిగూడలోని వార్డు కార్యాలయంలో నైన్‌స్టార్ హెల్త్ కేర్, జీజీ చారిటీ హాస్పటల్స్, పైడి రాకేష్‌రెడ్డి ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 350మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుచరిత రెడ్డి మాట్లాడుతూ బాగ్‌లింగంపల్లిలో పదికోట్ల రూపాయలు విలువచేసే భవనాన్ని ఉచితంగా హాస్పటల్ కు అప్పగించామని తెలిపారు. అక్కడ ఒక్క రూపాయికే ఓపీ చూస్తారని, ల్యాబ్ టెస్టులు కూడా 50శాతం రాయితీతో చేయటమే కాకుండా ఫార్మసీలో 20శాతం రాయితీ ఇస్తున్నారని తెలిపారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. నేడు చాలా మంది మధుమేహం, బీపీ వంటి వ్యాధులను సకాలంలో గుర్తించక పోవటం వల్ల ప్రాణాల మీదకు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు పాటించాలని, తొలి దశలోనే రోగలను గుర్తించటం వల్ల ప్రాణాపాయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవ్య, షఫీక్, సోనాలి, సునీల్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్లు దుర్గా, స్వాతి, సుస్మిత, గంగాధర్‌గుప్తా, నవీన్‌గౌడ్, శ్రేష్ట, సురేష్ పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు



వివేకానంద నగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు గాను కర్రపూజ నిర్వహిస్తున్న శ్రీవరసిద్ధి వినాయక సేవాసమితి కమిటి సభ్యులు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లను ప్రారంభించారు. వివేకానందనగర్ కాలనీలో డివిజన్ యువజన విభాగం అద్యక్షులు, శ్రీవరసిద్ధి వినాయక సేవాసమితి దేవిరింటి మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కర్రపూజ నిర్వహించారు.గత 10సంవత్సరాలుగా వినాయకుని మండపం ఏర్పాటు చేస్తూ వస్తున్నామని ఈఏడాది కూడా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కమిటి తరపున ఏర్పాట్లు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చెల్లయ్య, రవి ముదిరాజ్, సతీష్‌రెడ్డి, ఆదినారాయణ, సత్యనారాయణ, భాను ప్రకాష్, ఆకాష్, సాయి, శివరెడ్డి, గణేష్, శ్రావణ్‌తో పాటు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**వెంకటగిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..** యూసుఫ్‌గూడ వెంకటగిరి యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం కర్రపూజ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే గణేష్ నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పులిరామ్, జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, రవి కుమార్ గౌడ్, రాజేందర్ గుప్త, శ్రీనివాస్, చంద్రశేఖర్, గోపాల్, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆమడ దూరంలో కంటోన్మెంట్ అభివృద్ధి



కంటోన్మెంట్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేస్తున్న శంకర్ రావ్

తిరుమలగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు బిజెపి సీనియర్ నేత కె.బి.శంకర్ రావ్ దరఖాసస్తు అందించారు. ఈ ఎసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలోకంటోన్మెంట్ నియోజకవర్గం ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ తమ సేవా కార్యక్రమాలను అందిస్తానని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలంతా తనను ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్‌కు దరఖాస్తు చేసుకున్న రామన్‌గౌడ్



ఖైరతాబాద్ టికెట్ కోసం దరఖాస్తు అందిస్తున్న రామన్‌గౌడ్

హైదరాబాద్, సప్టెంబరు 10 ప్రభాతవార్త: బిజెపి కార్యకర్తలు, అభిమానులు కోరిక మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్ తనకు కైరతాబాద్ నియోజకవర్గం టికెట్ కేటాయించాలని ఆదివారం బిజెపి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. హిమాయత్‌నగర్ డివిజన్ నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి ఆయన ఊరేగింపుగా వెళ్ళి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

## ఉత్సాహంగా జరిగిన ఉట్టికొట్టె కార్యక్రమం



ఉట్టి కోట్టె కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎడ్ల సుధాకర్

హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: శ్రీకృష్ణా జన్మాష్టమిని పురస్కరించుకుని కాచిగూడ ఖాంగార్‌నగర్‌లోని శ్రీవినాయక నవయుగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉట్టి కోట్టే కార్యక్రమం వైభవంగా, ఘనంగా, ఉత్సహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ పాల్గొన్నారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు ఎం.జనార్ధన్, పి.ఛందర్‌చారి, జె.డి.రాహుల్, బాబాగౌస్‌పాషా, దిలీప్‌కుమార్‌నేత, ప్రకాష్‌రెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

## శ్రీ క్రిష్ణుడిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : మంత్రి తలసాని



మారేడ్‌పల్లి శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నిర్వాహకులు సంతోష్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: శ్రీ క్రిష్ణుడిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని రాష్ట్ర పశు సంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు, సుబ్రమణ్య స్వామి దేవాలయ చైర మ్‌న్ సి.సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్రలో మంత్రి తలసాని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, బిఆర్ఎస్ పార్లమెంటరీ సెక్రటరీ వేణుగోపాల్ చారి, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్‌హరిక ఆనంద్ బాబు, మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు స్కైలాబ్ యాదవ్, నారాయణ, కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు



అప్జల్‌గంజ్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి 54వ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు.ఈసందర్భంగా టిఎన్‌జిఓ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత 53 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు,భాధ్యతలు నేటి యువత,యువకులు తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో బస్తీవాసులు రవీందర్,వెంకటేష్,జి.మహేష్‌గౌడ్,ఆర్.కె.శ్రీనివాస్,వేణు,ప్రవీణ్,శ్రీహరి గౌడ్,ప్రతాప్‌గౌడ్,శ్రీకాంత్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగల జనాభా ప్రకారం సీట్లు కేటాయించాలి

### లేని పక్షంలో తగిన గుణపాఠం చెపుతాం

### మాదిగ మేధావుల ఫోరం హెచ్చరిక



మాదిగల డిక్లరేషన్‌ను ఆవిష్కరిస్తున్న ఫోరం ప్రతినిధులు

సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన తగినన్ని సీట్లు కేటాయించాలని మాదిగ మేధావుల ఫోరం డిమాండ్ చేసింది. తమకు అత్యధిక సీట్లుకేటాయించిన రాజకీయ పార్టీలకే మాదిగల మద్దతు ఉంటుందని, నిర్లక్ష్యం చేసిన వారికి తగిన గుణపాఠం చెపుతామని ఫోరం హెచ్చరించింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాదిగలు అగ్రభాగాన పాల్గొన్నారని గత పది సంవత్సరాల సిఎం కెసిఆర్ మాదిగలకు చేసింది ఏమిలేదని, దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ప్రకటించి, రాష్ట్ర మంత్రి వర్గంలో ఒకరు కూడా అవకాశం కల్పించలేదని, ఒక్కరికి కూడా ఛైర్మన్ పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా కెసిఆర్ తన వైఖరిని మార్చుకోవాలని లేకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతామని వారు హెచ్చరించారు.ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని, లిడ్‌క్యాప్ కార్పోరేషన్ ఏర్పా టు చేసి 5 వేల కోట్లు కేటాయించాలని, అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణి చేయాలని, ప్రభుత్వం స్వాదీనం చేసుకున్న భూములను మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మాదిగ మహనీయుల జయంతిలు, వర్ధంతిలను ప్రభుత్వం అధికారపూర్వ కంగా నిర్వహించాలని, వచ్చే కొత్త ప్రభుత్వం మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, నామినేటెడ్ పదవులు, ఇతర పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు.



సీతాఫల్‌మండిలో మౌనదీక్ష చేపట్టిన టీడీపీ నేతలు

## సీతాఫల్‌మండిలో టీడీపీ నేతల మౌనదీక్ష

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్తః ఏపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ చేసిందని నిరసనగా సీతాఫల్ మండి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగు దేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో మౌనదీక్ష చేపట్టారు. సైకో జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కార్యాక్రమం చేపట్టినట్లు తెలి పారు. ఈ కార్యాక్రమంలో గరిగే ప్రవీన్‌కుమార్, గండికోట విజయ్ కుమార్, శశిరేఖ, పొట్టిశ్రీను, వెంక టస్వామి, చిరంజీవి రాజు, శ్రీనివాస్, మురళికృష్ణ, చంద్రమోహన్, రాజు, ప్రవీన్, చందర్, లక్ష్మణ్, రాజేష్, గణేష్, సాయిరామ్, నరేష్, ప్రభాకర్, శివ పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు చేయూత

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : వర్షాలకు ఇబ్బంది పడుతున్న వీధి వ్యాపారులకు తనవంతు సహకారాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో కీర్తిరెడ్డి ఫౌండేషన్ ముందుకొచ్చింది. ఈ మేరకు కీర్తిరెడ్డి ఫౌండేషన్ అధినేత, హైదరాబాద్ సెంట్రల్ భాజపా ఉపాధ్యక్షురాలు, జూబ్లీహిల్స్ భాజపా నాయకురాలు కీర్తిరెడ్డి జూటూరు ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని కొందరు వీధి వ్యాపారులకు గొడుగులని అందజేయడం జరిగింది. ఈ గొడుగులు వర్షాకాలంలో వారి వ్యాపారానికి తోడ్పాటు అందిస్తాయని కీర్తిరెడ్డి జూటూరు పేర్కొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థికి ధరఖాస్తు చేసుకున్న గోవింద్‌రాఠి



అప్జల్‌గంజ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: బిజెపి సీనియర్ నాయకులు గోవింద్‌రాఠి అభిమానులతో కలిసి వెళ్లి తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి గోషామహల్ నియోజకవర్గం అభ్యర్థి కోసం ధరఖాస్తు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను బిజెపి పార్టీలో పలు కార్యక్రమాలల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ముఖ్యంగా తాను సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం జరుగుతుందన్నారు.

## నల్లపోచమ్మ దేవాలయంలో కాలేరు దంపతులు పూజలు



కాలేరు దంపతులను సత్కరిస్తున్న ప్రముఖులు

హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని నెహ్రూనగర్‌లోగల శ్రీనల్లపోచమ్మ దేవాలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఆయన సతీమణి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పేదలకు, భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేరు దంపతులను పలువురు ప్రముఖులు ఘనంగా సత్కరించారు.

## దేవుళ్లను పూజించడం వల్ల సకల దోశాలు తొలగుతాయి : శ్రీగణేష్

తిరుమలగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: దేవుళ్లను పూజించడం వల్ల సకల భాగ్యాలు చేకూరుతాయని శ్రీ గణేష్ పౌండేషన్ ఛైర్మన్ శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బొల్లారం కొత్త బస్తీలో గల విష్ణు భగవాన్ దేవాలయ వార్షికోత్సవాలు ఆలయ నిర్వాహకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ గణేష్ పౌండేషన్ శ్రీగణేష్ పాల్గొని విష్ణు భగవానుడికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీసుస్సలను అందుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీగణేష్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ దేవుళ్లను పూజించడం వల్ల సకల దోశాలు తొలగు తాయని చెప్పారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని పూజించడం హర్షించదగినదన్నారు. బంగారు వేణుగోపాల్, శ్రీకాంత్, కిరణ్, దుర్గేశ్, పల్లవి, అరుణ, ప్రభావతి, భవానీ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట గురుసేవా పురస్కారం ప్రదానం

బేగంపేట సెప్టెంబరు 10,ప్రభాతవార్త : నిజాం కళాశాలలో 18సంవత్సరాలు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా పనిచేసిన సంస్కృత ఉపన్యాసకులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ వారు ఉపాధ్యాయ వృత్తిలో ప్రతిభ కనబర్చిన వారికి విశిష్ట గురు సేవా పురస్కారాన్ని అందించారు.2023 సంవత్సరానికి గాను రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల నుంచి 170మందిని ఎంపిక చేసి వనితా మహా విద్యాలయ ఆడిటోరియంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులను ఘనంగా దుశ్శాలువా కప్పి,సర్టిఫికెట్ తో సత్కరించారు. డా.వెంకటేశ్వర్లు కు విశిష్ట గురు సేవా పురస్కారాన్ని అందుకోవడాన్ని బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి, ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలియజేసారు.ఈ పురస్కారానికి ఆయన ఎంపిక కావడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయనకు వైస్ ప్రిన్సిపాల్ ఎం.వసుధ,అనీ షరన్,డా.పద్మజ,శుభాకాంక్షలు తెలియజేసారు. సన్మాన కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ ఛైర్మన్ ఎం.భీమిరెడ్డి,బాలకిషన్, ప్రొఫెసర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫలాలను సామన్యులకు అందకుండా చేస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: యువకుల ప్రాణత్యాగాలు, ప్రజా పోరాటాలను చూసి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కేసీఆర్ జనం ఆకాంక్షలకు విరుద్ధగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు నాయకుడు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్దనగర్, వారాసిగూడ, సీతాఫల్‌మండి, చిలకలగూడ తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యాకర్తలతో కలిసి పాదయాత్ర జరిపారు. అధికార పార్టీ వైఫల్యాలలను ప్రజలకు తెలియజేస్తూ యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ ఇస్తే దాన్ని దుర్వినియోగం చేస్తూ కేవలం కుటుంబ సభ్యులు మాత్రమే లబ్దిపొందే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 500 వందలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. పేదలకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, అనిల్‌కుమార్, జయరాజ్, మహేందర్, సతీష్, లడ్డు, మహేష్, కిరణ్, శ్రీకాంత్, హరి, జలాల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్



చిక్కడపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజ కవర్గం బిజెపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని ఆదివారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ ఇరువురు దరఖాస్తు చేసుకున్నారు. బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ ఆశీర్వాదంతో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని పావనీ వినయకుమార్, వినయకుమార్ వివరించారు. ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలే తన సమస్యలుగా భావించి ముందుకు సాగుతానని అన్నా రు. డాక్టర్ కె.లక్ష్మణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, బిజెపి పార్టీ ఎదుగుదలకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

## ప్రజా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### జూబ్లీహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణు వర్ధన్‌రెడ్డి



బోరబండ రాజీనగర్‌లో పాదయాత్ర చేస్తున్న మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : ప్రజా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని జూబ్లీహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణు వర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బోరబండ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో ప్రజా పాదయాత్రను నిర్వహించారు. అడుగడుగున మహిళలు హారతులతో స్వాగతం పలికారు. పాద యాత్రలో భాగంగా ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలు అడిగి తెలు సుకున్నారు.రాబోయే రోజుల్లో తనకు మద్దతు ఇవ్వాలని సవ్యంగా వారిని అభ్యర్ధించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఈప్రాంత అభివృద్ధికి ఎంతో కృషిచేశానని ప్రజలు తన సేవలను ఎన్నటికి మరువరని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డివిజన్ బోరబం డ కాంగ్రెస్ అధ్యక్షులు బి.అశోక్, కబీర్, సుశీల్ కుమార్, తిరుపతి, ధనవీర్, ప్రవీణ్, దూదల రవిగౌడ్, పోతురాజు నర్సింగరావు పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు

## జేసిఐ ముందుకు రావడం అభినందనీయం : కొంతం దీపిక



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు 3 వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక,చిత్రంలో జేసిఐ ప్రతినిధులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు జేసిఐ సికింద్రాబాద్ చారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపకి తెలిపారు. జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సికింద్రాబాద్ ఛాంబర్ చారిటబుల్‌ట్రస్ట్ అధ్వర్యంలో సికింద్రాబాద్, మారేడ్‌పల్లి, తిరుమలగిరి మండలాల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దాదాపు 105 మంది విద్యార్థులకు 3 వేల రూపాయల చొప్పున ఒక్కొక్క విద్యార్ధికి నగదు, స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జేసిఐ జోన్ అధ్యక్షులు సిప విధి గుప్తా,జోనల్ ఉపాధ్యక్షులు బి.రుచినా మదానీ, ఫ్రోగ్రామ్ డైరెక్టర్ జయంతి శెట్టి, జోనల్ డైరెక్టర్ నిలేశ్ కరియా, సుదిందర్ రాజు, గౌరి శెట్టి,రాజేశ్వర్ ఉప్పల, సందీప్, శ్రీధర్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శాలువకప్పి ఘనంగా సత్కరించారు. అదే విధంగా ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు, స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

## మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ సర్కార్ పెద్దపీట



లాస్యనందితను కలిసిన సీబీఎన్ నగర్ కు చెందిన మహిళలు

బేగంపేట సెప్టెంబరు 10,ప్రభాతవార్త : మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత అన్నారు.ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 2 సీబీఎన్ నగర్ కు చెందిన మహిళలు పలువురు లాస్య నందితను కల్సి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా లాస్య నందిత మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గల్లీతో తన తండ్రి దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న కు అభిమానించే ఎన్నో హృదయాలు ఉన్నాయని,వారందరికీ తాను అండగా ఉంటానని అన్నారు.మహిళల కోసం ఈ ప్రభుత్వం గృహలక్ష్మి వంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చిందన్నారు.తన తండ్రి అకాల మరణం తమతో పాటు నియోజకవర్గం ప్రజలందరికీ పెద్ద లోటని అందరి అభిమానం,అధిష్టానం ఆదేశంతో రానున్న ఎన్నికల్లో తాను ప్రజల ముందుకు వస్తున్నానని ప్రతి ఒక్కరూ మీ బిడ్డగా దీవించి ఆదరించాలని లాస్య నందిత అన్నారు.ఈ కార్యక్రమంలో రాణి,హేమలత,ఎం.రేణుక,ఎస్.రేణుక,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## గొప్పసంప్రదాయ రుషితుల్యుడు, సాహితీమూర్తి ఆచార్య జి.వి.ఎస్

### తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : గొప్పసంప్రదాయ ఋషితుల్యుడు, సాహితీమూర్తి, ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం అని, ఆయన కుటుంబం సంస్కృతికి, సంప్రదాయాలకు నెలవన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఆ కుటుంబంలో సౌమ్య వారణాసి మరువరాలిగా అమ్మమ్మ తాతల పేర్లమీద 2019లో ధృవఫౌండేషన్‌ను ప్రారంభించి చేస్తున్న సాహిత్య, సామాజిక సేవాకార్యక్రమాలు, సెప్టెంబరు 10 తాత జివిఎస్ జయంతిన వారిని స్మరించుకొంటూ సాహితీసేవలో కలికితురాయి వంటివారికి స్మారక పురస్కారాలు ప్రతీ సంవత్సరం అందజేయడం తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆదివారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో ధృవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా డా. కె.వి.రమణాచారి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ సౌమ్య వారణాసితో కలిసి అకోబరు 20న తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న ఆచార్య జివిఎస్ సాహితీ పురస్కారం, సుశీల సుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారాల ఆహ్వానపత్రికను ఆవిష్కరించి ప్రసంగిస్తూ ఈ సంవత్సరానికిగాను జివిఎస్ సాహితీ పురస్కారం ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు; సుశీల సుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారం ఆచార్య కాత్యాయనీ విద్మహేకు ఇవ్వడం, పురస్కారంతోపాటు 10వేల రూపాయల నగదు బహుమతిని ఒక్కొక్కరికి అందజేస్తామని, ఇది సాహితీ సారస్వత లోకాలకు చాలా సంతోషదాయకమన్నారు.

## ఉదయనిధి స్టాలిన్‌ను కఠినంగా శిక్షించాలి

### హిందూ జనజాగృతి సమితి రాష్ట్ర సమన్వయకర్త చేతన్



ధర్నా నుద్దేసించి ప్రసంగిస్తున్న హిందూ జన జాగృతి సమితి రాష్ట్ర సమన్వయకర్త చేతన్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: సనాతనహిందూ ధర్మాన్ని అవహేళన చేసి, హిందువుల మనోభావాలు దెబ్బ తీసిన తమిళనాడు రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ పై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని హిందూ జనజాగృతి సమితి రాష్ట్ర సమన్వయకర్త చేతన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి చేతన్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని అవహేళన చేసిన స్టాలిన్‌తో పాటు ఆయనను సమర్ధిస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించటానికి యుగ యుగాల నుండి ఎవరికీ సాధ్యం కాలేదని అన్నారు. గత యుగాలలో రాక్షసులు సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని ప్రయత్నిస్తే కలియుగంలో కొందరు రాక్షసులు ఇలా మాట్లాడుతున్నారని, వీరంతా కాల ప్రవాహంలో కొట్టుకుపోతారు కానీ సనాతన ధర్మం మాత్రం నిత్య నూతనంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శివసేన రాష్ట్ర అధ్యక్షులు శివాజీ, వానర సేన జాతీయ అధ్యక్షులు నామ్‌రాం రెడ్డి, హైకోర్టు న్యాయవాది మౌనిక సుంకర, బాలకృష్ణ, మౌనికరెడ్డి పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతిలో పోలీసులు, బిజెపి మధ్య వాగ్వాదం



చాకలి ఐలమ్మ వర్ధంతిలో పోలీసులను నిలదీస్తున్న బిజెపి నేత కీర్తిరెడ్డి జూటూరు

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ చౌరస్తా సమీపంలోని కెబిఆర్ పార్క్ వద్ద గల విగ్రహానికి నివాళులు అర్పించడానికి వెళ్ళిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు, జూబ్లీహిల్స్ బిజెపి నాయకురాలు కీర్తిరెడ్డి జూటూరుని ఆదివారం పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, భాజపా కార్యకర్తల మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఆమె తనను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఎమ్మెల్యే వచ్చేంతవరకు నివాళులు అర్పించడానికి వీల్లేదంటూ అక్కడి నేతలను వారు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మీద కీర్తిరెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించడానికి మీ అనుమతి కావాలా అంటూ ప్రశ్నించారు. మమ్మల్ని ఆపడానికి మీరెవరు అంటూ నిలదీశారు. అసలు ఇదేమన్నా మీ ఇలాఖానా, మీ జాగీర్ అనుకుంటున్నారా అంటు నిలదీశారు. గోపినాథ్ అండ్ గ్యాంగ్ గో బ్యాక్ అంటూ కీర్తిరెడ్డి నినదించారు.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ప్రకాశ్‌గౌడ్



వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్ దేవ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆపద్బంధు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు.ఆపద్బంధు సేవా సమితికి చెందిన పలువురు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కాగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శివాజీచౌక్‌లో ఆదివారం తెలంగాణ వీర నారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ప్రేమ్‌గౌడ్,యూత్ అధ్యక్షులు రఘు యాదవ్,నాయకులు సరికొండ వెంకటేష్ లక్ష్మీ,గూడా రాజులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న డాక్టర్ సుస్మిత

కంటోన్మెంట్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని, కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకురాలు డాక్టర్ సుస్మిత శంకర్ రావ్ తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ శంకర్ రావ్ కుమార్తె కంటోన్మెంట్ అసెంబ్లీ బిజెపి టికెట్ కోసం ఆ పార్టీ నాయకత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఎసందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి కంటోన్మెంట్ ప్రజలకు చేసిన సేవలను, బిజెపి చేపడుతున్న కార్యక్రమాలు, పార్టీ విధి విధానాలతో కంటోన్మెంట్ బిజెపి కైవసం చేసుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సుభాష్ చంద్ర, ఆకుల విజయ, దాసరి మల్లేశంలకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్‌కు చెందిన బిజెపి నాయకులు ఇటుక దయానంద్,కె.మల్లేశ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## దానాల్లో అన్నదానం పవిత్రమైనది


పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న నూతి శ్రీకర్‌శర్మ

సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: దానాల్లోకెల్ల అన్నదానం అత్యంత పవిత్రమైనదని, గొప్పదని శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ చెప్పారు. త్రేతాయుగం, ద్వాపర యుగాల్లో యజ్ఞయాగాదులు, తపస్సులు వల్ల ప్రముఖులు మోక్షాన్ని పొందేవారని, కలియుగంలో మాత్రం దాన ధర్మాలు, దైవారధన, సువర్ణదానం, కన్యాదానం, వస్త్రదానం, గోదానం, అన్నదానం చేస్తూ మోక్ష మార్గం కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. శ్రావణమాసంను పురస్కరించుకుని ఆదివారం నాడిక్కడ పేదలకు అన్నదానం చేసి, నిత్యావసర వస్తువులను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విశ్వంలో ఏ ప్రాణికైన జీవించడానికి ఆహారం అవసర తప్పనిసరి, సంపద కలిగిన ప్రముఖులు తమకు ఉన్నదానిలోనే అన్నదానం చేసి మోక్షం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు వేసే బాధ్యతను పార్టీ శ్రేణులు చేపట్టాలి

**సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్**


థ్రిల్ సిటీలో ఓటరు నమోదు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న తలసాని సాయికిరణ్ యాదవ్

బేగంపేట సెప్టెంబరు 10,ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా చైతన్యం కల్పించే బాధ్యతను పార్టీ శ్రేణులు చేపట్టాలని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జ్ తలసాని సాయికిరణ్ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఆదివారం పీవీ మార్గ్ లోని థ్రిల్ సిటీ లో ఓటరు నమోదు నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సనత్‌నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదు పోలింగ్ బూత్‌ల మార్పిడి వంటి ప్రక్రియ గతంలో ఎంతో ఇబ్బంది కరంగా ఉండేదని,ప్రస్తుతం అలా కాకుండా నూతన పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఈ సమావేశంలో కార్పోరేటర్లు, టి.మహేశ్వరి శ్రీహరి,కొలను లక్ష్మి,కుర్మ హేమలత,మాజీ కార్పోరేటర్లు నామన శేషుకుమారి,అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్,ఆకుల రూపా, ఉప్పల తరుణి,డివిజన్ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాసగౌడ్,గుర్రం పవన్‌కుమార్ గౌడ్,వెంకటేష్ రాజు,హన్మంతరావు,నాయకులు డి.వి.నరేందర్‌రావు నాయి,తలసాని స్కైలాబ్ యాదవ్,పీఎల్ శ్రీనివాస్,ఖలీల్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీహరి,అశోక్ యాదవ్,ఏసూరి మహేష్,నాగులు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గ్రామోత్సవ క్రీడలు


ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో క్రీడాకారులతో ఈషా పౌండేషన్ వాలంటీర్లు, డిపిఎస్ సీఈఓ యశ్వస్వి

నాచారం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: క్రీడలు గ్రామీణుల జీవితంలో ఒక భాగం కావాలని ఈషా ఫౌండేషన్ చేస్తున్న కృషి ఎంతో గొప్పదని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈవో యశస్వి కొనియాడారు. ఈశా గ్రామోత్సవం పేరుతో నిర్వహించిన క్రీడా పోటీలు ఆదివారం నాచారం డీపీఎస్‌లో విజయవంతంగా ముగిసాయి. మహిళలకు త్రో బాల్,పురుషులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సిరిసిల్లకు చెందిన రాచెర్ల గొల్లెపల్లి జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.సిరిసిల్లా గంబీరావుపేట్, శ్యాంపేట్, వరంగల్, కమలాపూర్ క్రీడాకారులు తమ స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన డిపీఎస్ సీఈఓ యశస్వి, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ గౌడ్ పాల్గొని గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గుస్సాడీ గోండు నృత్యం గ్రామోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా 9 జిల్లాల నుంచి జిల్లా స్థాయి పోటీలకు227 వాలీబాల్ ఇంకా 119 త్రోబాల్ టీంలతో అద్భుతమైన స్పందన వచ్చిందని సుమారు 2700 మంది ఆటగాళ్లు గ్రామోత్సవంలో పాల్గొన్నారని వాలింటీర్లు పేర్కొన్నారు.

## జీవో 2ను రద్దు చేసి ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

**బహుజన టీచర్స్ అసోసియేషన్ డిమాండ్**


సమావేశంలో మాట్లాడుతున్న చైతన్య, దానయ్య,నిరంజన్ మౌర్య

హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త: ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం జరిగే విధంగా తీసుకువచ్చిన జీవోనెంబర్2ను రద్దు చేసి రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూడాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. చైతన్య మాట్లాడుతూ జనరల్ కోటాలో నియామకం అయిన ఉపాధ్యాయులకు అవకాశాన్ని బట్టి జనరల్ కోటాలోనే పదోన్నతులు కల్పించాలని కోరారు. పదోన్నతుల సమయంలో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం ద్వారా ఇతర ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 2 ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఏవిధంగానైతే రెండురకాలుగా లబ్ది జరుగుతుందో అదే తరహాలో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి దానయ్య, బిటిఏ ప్రతినిధులు నిరంజన్, సత్యనారాయణ, గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసిన ఎస్సార్ మల్లేష్


బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు వేసేందుకు వెళ్లే ముందు ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో పూజలు నిర్వహించిన ఎస్సార్ మల్లేష్

బేగంపేట సెప్టెంబరు 10,ప్రభాతవార్త : ఎన్నో ఏళ్లుగా భారతీయ జనతాపార్టీకి సేవలు అందిస్తున్న తనకు రానున్న ఎన్నికల్లో సనత్‌నగర్,సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల పరిధిలో ఎక్కడి నుంచైనా అవకాశం కల్పించాలని కోరుతూ మహంకాళీ జిల్లా సహ కోశాధికారి ఎస్సార్ మల్లేష్ ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో తన దరఖాస్తును అందజేసారు.ముందుగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో బీజేపీ నాయకులతో కల్సి వెళ్లి అమ్మ వారికి ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తన దరఖాస్తును రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అందజేసారు.ఈ కార్యక్రమంలో బీరం నర్సింగరావు,నెమలి ఆనంద్.విజ్జిలాల్,మధుసూధన్,గోవింద్,శ్రావణ్,పెద్ది అనిల్‌ముదిరాజ్,దుర్గాప్రసాద్, రవికిరణ్,ప్రవీణ్,సునీల్ ఉపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట నియోజకవర్గంలో బిజెపి విజయం సాధించడం ఖాయం

**బిజెపి పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు**


ప్రసంగిస్తున్న బిజెపి పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలమైన శక్తిగా ఉద్భవించి, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు, నాయకులకు ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం బిజెపి నగర కార్యాలయంలో అంబర్‌పేట నియోజకవర్గం కార్యకర్తలు, నాయకుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని అత్యధిక మెజారిటీతో గెలిచే స్థానాలలో అంబర్‌పేట స్థానం ఒకటని అన్నారు. నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్‌రాజ్, అజయ్, కార్పొరేటర్ ఉమా రమేష్‌యాదవ్, కోశాధికారి సూర్యప్రకాశ్‌సింగ్, నాయకులు కత్తుల సుదర్శన్, రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్


లబ్ధిదారునికి చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పూర్తి భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలిచిందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం అమీర్‌పేట్ డివిజన్ కుమ్మరబస్తీకి చెందిన వ్యక్తులు అనారోగ్యంతో బాధపడుతున్న దేవేందర్, రాముగౌడ్‌లకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో మంత్రి చేతులమీదుగా అమీర్‌పేట్ డివిజన్ మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారితో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ డివిజన్ బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కూతురు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : శ్రీగణేష్


5వ వార్డు కాకగూడ నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న శ్రీగణేష్

అడ్డగుట్ట,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని ఎస్.జి.ఎఫ్. అధినేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డు కాకగూడలోని నల్లపోచమ్మ దేవాలయం ఆదివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎదురు భోనం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు హేమంత్ శర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు బాలక్రిష్ణ, అరవింద్, కె.బిక్షపతి, సోను, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు


బిజెపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చింతల రామచంద్రారెడ్డి

సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని మోర్చా కార్యాలయంలో ఆనేక మంది ఆదివారం బిజెపి పార్టీలో చేరారు. మోర్చా నగర ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో కైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో భరత్, కిరణ్, సీతారాం, కార్తీక్‌లతోపాటు మరో వంద మంది బిజెపిలో చేరారు. వారికి చింతల రామచంద్రారెడ్డి కండువాలను కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌ముదిరాజ్, నగర ఉపాధ్యక్షుడు పి.ప్రసాద్, నాయకులు జ్యోతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు


మహిళలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అకర్షితులై అలాగే అంబర్‌పేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నల్లకుంట డివిజన్‌కు చెందిన 50 మంది యువకులు, బిజపికి చెందిన మహిళా కార్యకర్తలు బిఆర్‌ఎస్‌లో చేరారు. ఆదివారం గోల్నాకలోని ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో వారు బిఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాను కాలేరు కంపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నల్లకుంట డివిజన్ పార్టీ అధ్యక్షుడు మేడి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను స్పూర్తిగా తీసుకోవాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి


బోయిన్‌పల్లిలో చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన చాకలి ఐలమ్మ ఆశయాలను స్పూర్తిగా తీసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్‌ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రజలకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, సతీష్, బాబయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ ధరఖాస్తు అందజేస్తున్న దృశ్యం

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న బిజెపి ప్రభుత్వం

చార్మినార్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృషి చేస్తున్నదని సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు.సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బా క్రీ చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి టిక్కెట్ కేటాయించాలని కోరుతూ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్మినార్‌తో పాటు యాకుత్‌పుర, బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరుతూ ధరఖాస్తు అందజేయటం జరిగిందని తెలిపారు.పాతబస్తీకి చెందిన పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ వీర నారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి


కార్యక్రమంలో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 10 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని గగన్‌పహాడ్‌లో ఆదివారం తెలంగాణ వీర నారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జరిగింది. జీహెచ్‌ఎంసి కౌన్సిల్ విప్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి చిట్యాల ఐలమ్మ చిత్ర పటా నికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.వల్లూరి శంకర్,వల్లూరి శ్రీనివాస్,తలారి చిన్న,పి.శంకర్, మల్లేష్, జంగయ్య,కృష్ణ,బాబూరావు,నగేష్,శ్రైలెం,మాజీ కౌన్సిలర్ క్రిష్ణయ్య గౌడ్,పి.రామచం దర్, వెంకటయ్య, అరుణ్ యాదవ్,జగన్, అజయ్, మల్లయ్య,వినయ్‌రెడ్డి, సాయిరెడ్డి, బొమ్మరాజు నర్సింహ్మాలు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ పోరాటం అందరికి ఆదర్శం


చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఐక్య వేదిక నాయకులు

హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: కార్వాన్, శారదానగర్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద బిసి కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమంలో వేదిక నేత సీమల శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కారదర్శి కొల్లురి అనిల్‌కుమార , అంబటి శ్రీనివాస్, పి.శ్రీనివాస్, జె.కృష్ణ, అడికి మల్లికార్జున్, నర్సింగ్, దేవందర్‌చారి, గోవర్ధన్, రాకేష్, పురుషోత్తమంసింగ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రజలకు చాకలి ఐలమ్మ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆమె పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకుని బిసిలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.

## వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ


పర్వత్‌నగర్ చౌరస్తాలో చాకలి ఆయిలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న రజక సంఘం నేతలు

యూసఫ్‌గూడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : భూమి కోసం... ముక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం.. పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక, తెలంగాణ వీరవనిత చాకలి ఆయిలమ్మ అని తెలంగాణ రజక సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగలిరాజు అన్నారు.శనివారం పర్వత్‌నగర్ చౌరస్తాలో చాకలి ఆయిలమ్మ విగ్రహం వద్ద ఆమె వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాకలి ఆయిలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరయ్య, సి.బ్రహ్మ, సుంకన్న,డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, రాము యాదవ్, విష్ణు, సుధాకర్, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రామాయణమేళా కన్వీనర్‌గా ఎన్నికైన గోవింద్‌రాఠి

బేగంబజార్: రామాయణమేళా ఛీఫ్ కన్వీనర్‌గా గోవింద్‌రాఠి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. రాజస్థాన్ ప్రగతి సమాజ్ భవనంలో సమావేశం జరిగింది.సమావేశంలో గోవింద్‌రాఠిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజస్థాన్‌ప్రగతి సమాజ్ అధ్యక్షులు కమల్‌నారాయణ్ అగర్వాల్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 51వ రామాయణ సమేళ్మనము అక్టోబర్ 15వ తేదిన ప్రారంభమై24వ తేది వరకు కొనసాగుతుం దన్నారు. గోవింద్‌రాఠి మాట్లాడుతూ ఈ సారికూడా జరిగే రామాయణ్‌మేళా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకుగాను కృషి చేయనున్నట్లు చెప్పారు.51వ రామాయణమేళా ఉత్సవాలను అందరి సహకారంతో పూర్తి చేస్తానన్నారు.రాజస్థానీ ప్రగతి సమాజ్ అధ్యక్షులు కమల్‌నారాయణ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయ ఛైర్మన్ మృతి


నివాళులు అర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: నగరంలో ప్రసిద్ది గాంచిన వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పునర్ నిర్మాణ కమిటీ ఛైర్మన్ జి.మురళీప్రసాద్(66) శనివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా అస్వస్థతగా ఉన్న మురళీప్రసాద్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నారు. అప్పటి నుంచి స్వస్థత చేకూరినప్పటికీ గత మూడు నెలలుగా వివేక్‌నగర్‌లోని తన ఇంటికే పరిమితమ య్యారు. ఈ క్రమంలో అనారోగ్యంగా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శనివారం వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని మూసివేశారు. కాగా మురళీప్రసాద్ భౌతికకాయాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిఆర్‌ఎస్ యువనేతముఠా జైసింహా, ఆలయం ఈవో మాచర్ల దేవనాథం, ఆలయం ప్రధాన అర్చకులు బుగ్గ లక్ష్మి పతిశర్మ, ఆలయం అర్చకులఉ టి.వెంకటాద్రి, కృష్ణమూర్తి, ఎస్‌బివిఎన్. ఆచార్యులు, సిబ్బంది శివ, ఆలయం పూర్వ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, లక్ష్మీగణపతి దేవాలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, బల్ల ప్రశాంత్ సంతాపం తెలిపారు. అంత్యక్రియలు బన్సీలాల్‌పేటలోని నిర్వహించారు.

## ప్రకృతిని కాపాడుకోవటం మన బాధ్యత

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**



ర్యాలీ నిర్వహిస్తున్న ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ విద్యార్థులు

ధర్నాచౌక్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: ప్రకృతిని కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ ఎన్‌సీసీ విద్యా ర్థులు ప్లాస్టిక్ వాడకం, ప్రకృతిపై ప్రభావం అనే అంశంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిధిగా హాజరై గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ప్రకృతిపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల భూసారం తగ్గిపోయి పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రీసైక్లింగ్ ప్లాస్టిక్ వస్తువులు మాత్రమే వినియోగించాలని సూచించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థులు హాజరయ్యారు.

## ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు


మల్లాపూర్‌లో త్రైత సిద్ధాంతం ఆద్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా కృష్ణుడిని ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

నాచారం, సెప్టెంబర్ 10 ప్రభాత వార్త : మల్లాపూర్ నర్సింహానగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం త్రైత సిద్దాంతము, ప్రభోధ సేవా సమితి హిందు జ్ఞాన వేదిక శాఖ ఆద్వర్యంలో ఆదిదవారం కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. త్రైత సిద్దాంతం ఆద్వర్యం లో భక్తులు, వాలింటర్స్ ఈ నెల 6నుంచి వివిద రకాలుగా కృష్ణామి వేడులకు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ముగింపు వేడుకలు చివరి రోజు సందర్భంగా కృష్ణుదుని పుర వీదుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీకృష్ణుని ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్ర మంలో శాఖ నిర్వాహకులు ఎం.నరసింహ్మారావు, భూలక్ష్మిపొలే, శ్రీరాములు, తిరుమలేష్,మడికొండదేవి, నెల్లుట్ల నవనీత, ఎంజాల శేఖర్, జి.విజయ, వెంకటేశ్వర్లు, గిరి, వెంకట్, కుమార్, బి.నరసింహ్మాతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## ముగిసిన బిఎన్‌ఐ గోనాట్ 2023 ఎగ్జిబిషన్

**రెండురోజులపాటు ఉత్సాంగా సాగిన ప్రదర్శన**

హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త: బిఎన్ఐ హైదరాబాద్ రీజియన్ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన బిఎన్ఐ గోనాట్ 2023 రెండురోజులపాటు ఉత్సాంగా జరిగి ఆదివారంతో ముగిసింది. శనివారం జరిగిన ప్రారంభోత్సవంలో బిఎన్ఐ జాతీయ డైరెక్టర్ హేము సువర్ణ , డైమండ్ కింగ్ ఆఫ్ సూరత్ ఛైర్మన్ సావ్జీ ధోలాకియా ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించగా ..హైదరాబాద్ డైరెక్టర్ సంజనాషా, కామధేను డైరెక్టర్ హిమవంత్ వల్లభనేని పాల్గొన్నారు. రెండురోజుల జరిగన ఈకార్యక్రమంలో మొదటిరోజు సెమినార్ నిర్వహించారు. ఈసెమినార్‌లో ప్రభావవంతమైన వ్యాపార దిగ్గజాలు, స్పూర్తిదాయక వక్తలు తమ అనుభవాలను పంచుకున్నారు. అలాగే భారతదేశం నలుమూల నుంచి వచ్చిన వారికోసం 200 స్టాల్స్ ఏర్పాటు చేయగా వివిధరకాల ఉత్పత్తులను, సేవలను అందులో ప్రదర్శించారు. ఈసందర్భంగా నిర్వహించిన రంగురంగుల ఫ్యాషన్‌షో, డాన్స్‌షోలు అందరినీ ఆకట్టుకున్నాయి.



మంత్రి కెటిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త దంపతులు కలిశారు.త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని విన్నవించినట్లు తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVL COURTS AT: HYDERABAD**

**Tr. O.P. NO. 39 OF 2023**

BETWEEN:

**B. Sanjay Kumar Saxena ...Petitioner**

**The State of Telangana And Others. ...Respondents**

To,

**K.M. Madhusudhan Rao** S/o Kantha Malleshwar Rao, Aged: 43 Yrs, Occ: Business, R/o. 16-2-751/A/69, Flat No: 303, Sai Unique Residency, Saidabad, Hyderabad. **(R-18)**

Take notice that the Petitioner named above filed **Tr. O.P. No. 39 of 2023** against you and others and the above Tr. O.P. is posted on **29-09-2023 at 10:30** am for your appearance on the said date before the said Hon'ble Court, either in person or through an Advocate, failing which the Tr. O.P. will be disposed as per law.

*(By Orders of the Hon'ble Court)*

**B. SANJAY KUMAR SAXENA**
3-6-789, TO 791, NEAR SUDHA CINEPOLIS C, BELA, HYDERABAD-65, PETIONER (P.I.P)

